నాల్గవ సందేశము

## *నూతన యెరూషలేము వలె నూతనముగా అగుట ద్వారా మన సంస్కృతిని భర్తీ చేయడానికి మరియు వాస్తవికతయందు ఒక్క నూతన పురుషునిగా అవ్వడానికి పునరుత్థాన జీవము యొక్క తాజా సరఫరాతో దినదినము నూతనపరచబడుట*

లేఖన పాఠ్యాంశము: 2 కొరి. 4:16; ఎఫె. 2:15; 4:22–24; కొలొ. 3:10–11.

**I. "కావున మునుపటి ప్రవర్తన విషయములోనైతే, మోసకరమైన దురాశవలన చెడిపోవు మీ ప్రాచీన పురుషుని వదలుకొని."—— అని ఎఫెసీయులు 4:22 చెప్పుచున్నది:**

A. ప్రాచీన పురుషుడు అనగా మన ప్రాణమందున్న మన స్వాభావిక జీవమును సూచించును; ప్రాచీన పురుషుడు మన వ్యక్తిత్వమై యున్నది, ఇది దేవుని చేత సృష్టించబడెను, కానీ పాపము ద్వారా పతనమాయెను–రోమా. 6: 6:

1. ప్రాచీన పురుషుడు దానికి సంబంధించిన దంతయు సంఘ జీవనమునకు నష్టముగా నున్నది; ప్రాచీన పురుషుడు ఎక్కడ ఉండునో, అక్కడ సంఘము ఉండదు; దీని అర్థం మనం ఏమైయున్నామో, మనము ఏమి కలిగియున్నామో, మరియు మనం ఏమి చేయగలమో అన్నది సంఘ జీవనమును అసాధ్యముగా/అసంభవముగా చేస్తుంది.

2. మనము ప్రాచీన పురుషుని ప్రకారం జీవించుటను కొనసాగిస్తే, సంఘ జీవనము తీవ్రముగా నష్టపరచబడును, ఇంకా అంతమొందించును; మనము మునుపటి ప్రవర్తన విషయమునకు/జీవన విధానమునకు సంబంధించిన ప్రాచీన పురుషుని విడిచిపెట్టినట్లయితే, మనము అద్భుతమైన సంఘ జీవనమును కలిగి ఉంటాము, అనగా నూతన యెరూషలేమునకు చిరుపటముగా ఉన్న సంఘ జీవనమును కలిగి ఉంటాము; అటువంటి సంఘ జీవనములో విభజనను కలిగి ఉండుట అసాధ్యమై యుండును.

B. మునుపటి ప్రవర్తన విషయము అను పదములు అనునవి చాలా గొప్ప విషయాన్ని తెలుపుచున్నవి; ప్రపంచములోని ప్రతి దేశములో మరియు ప్రతి ప్రజల మధ్యలోను ఒక ప్రత్యేకమైన జీవన విధానము ఉంటుంది:

1. పూర్వపు జీవన విధానములో, మునుపటి ప్రవర్తన విషయములో మనకు సంబంధించిన ప్రతిదీ ఇమిడి ఉంటుంది; మనం ఏమైయున్నామో, మనం ఏమి చేయగలమో, మనం ఏమి కలిగియున్నామో అంతటిని మనం విడిచిపెట్టాలి; మన జీవన విధానాన్ని మరియు మన సంస్కృతిని మనం విడిచిపెట్టాలి; మన సంస్కృతి ఎంత బలముగా ఉంటుందో, మనం ఇతరులతో అంతెక్కువగా క్లిష్టముగా ఉంటాము – ఎఫె. 4:31–32; కొలొ. 3:12–14.

2. మనము నిజముగానే నూతనపరచబడాలని కోరుకొనుచున్నట్లయితే, మన జీవన విధానాన్ని మరియు మన సంస్కృతిని కలిగి ఉన్న మునుపటి జీవన విధానాన్ని మనం విడిచిపెట్టాలి; నూతన పురుషునిలో గ్రీకుదేశస్థునికి యూదునికి స్థానము లేదు; పరదేశికి సిథియునికి స్థానము లేదు, దాసునికి స్వతంత్రునికి స్థానము లేదు/అవకాశం లేదు, ఎందుకంటే ఈ ప్రజలలో కనుగొనబడు మునుపటి జీవన విధానము తీసివేయబడెను.

3. మనం పాత జీవన విధానానికి తిరిగి వచ్చినప్పుడల్లా, మనం అంతరంగములో చీకటిమయముగా ఉన్నామని మరియు దేవుని జీవము నుండి వేరుచేయబడ్డామని మనం అప్రయత్నముగానే సంవేదించెదము – ఎఫె. 4:17–19.

4. సంఘ జీవనమును కలిగియుండగోరితే, వివిధ సంస్కృతులు మరియు దేశాలకు చెందిన ప్రజలు తమ పూర్వపు జీవన విధానములో మూర్తీభవించిన ప్రాచీన పురుషుని విడిచిపెట్టాలి; సంఘ జీవనములో కేవలం క్రీస్తుకు మాత్రమే స్థానము కలదు – కొలొ. 3:10–11.

5. జాతీయత ప్రకారం ఏర్పడిన సంఘములుగా పిలువబడుచున్న వాటిని చూచుట ఎంతో దుఃఖకరమైన విషయం; మన వారసత్వాన్ని/పూర్వ సంస్కృతిని సంపదగా భావించడానికి బదులుగా, మనము వాటిని నిరాకరించాలి; మనము మన పాత సమాజిక జీవితాన్ని ఆటోమేటిక్ గా ఇష్టపడతాము, కాని మన జీవన విధానము స్వభావములో, ప్రవర్తనలో, ఆచరణలో సంపూర్ణముగా నూతనముగా అవ్వాలి.

**II. ఎఫెసీయులకు 2:15–16 లోని నూతన పురుషుడు సమిష్టి మానవుడు గనుక, 4:24 లోని నూతన పురుషుడు కూడా సమిష్టి మానవుడై యుండాలి; ఎఫెసీయులు 4:24 ప్రకారం, ఇప్పటికే క్రీస్తునందు సృష్టించబడిన నూతన పురుషున్ని మనం తప్పక ధరించుకోవాలి:**

A. బాప్తిస్మములో మనము ప్రాచీన పురుషుని విడిచిపెట్టెదము, ఇది క్రీస్తుతోపాటు సిలువ వేయబడి, సమాధి చేయబడెను; బాప్తిస్మములోనే మనము నూతన పురుషుని ధరించుకొందుము – 22–24.వ; రొమా. 6:6,4.

B. ప్రాచీన పురుషుని విడిచిపెట్టుట మరియు నూతన పురుషుని ధరించుకొనుట అనునవి నెరవేర్చబడిన వాస్తవాలు; ఇప్పుడు మన మనస్సు యొక్క ఆత్మయందు నూతనపరచబడుట ద్వారా ఈ వాస్తవాలను మనం అనుభవించాలి, గ్రహించాలి – ఎఫె. 4:23:

1. ప్రాచీన పురుషుని విడిచిపెట్టుట అనగా స్వయానికి సిలువను అన్వయించుట ద్వారా మన ప్రాచీన స్వయమును తిరస్కరించుట మరియు త్యజించుటైయున్నది– 22.వ; మత్తయి. 16:24.

2. నూతన పురుషుని ధరించుకొనుట అనగా యేసు క్రీస్తు ఆత్మ యొక్క సమృద్ధి సరఫరా ద్వారా క్రీస్తును జీవించుట మరియు ఘనపరచుటైయున్నది (ఫిలి.1:19–21); ఇది నూతన పురుషుని సృష్టించుటలో క్రీస్తు నెరవేర్చిన వాటిని అన్వయించుకొనుటై యున్నది (ఎఫె. 2:15; 4:24).

C. మన ఆత్మ దేవుని ఆత్మతో మిళనమగుట వలన మన మనస్సు యొక్క ఆత్మగా అవ్వాలి (23.వ); అప్పుడు మన జీవనమంతా ఆత్మ చేతనే ఉంటుంది, మనం ఏమి చేసిననూ ఆత్మ ప్రకారముగా ఉంటుంది. మనము ఈ ఆత్మ చేత నూతనపరచబడినప్పుడు, మనము నూతన పురుషుని ధరిస్తాము.

D. మన మనస్సులోనికి వ్యాపించుచున్న, దానిని నింపుచున్న మిళితాత్మ ప్రకారము మనము నడుచుకోవాలి; ఈ విధంగా నూతన పురుషుని యొక్క అనుదిన నడక మనస్సు యొక్క ఆత్మయందు ఉంటుంది; ఇది సంఘ జీవనము యొక్క రహస్యము – 23.వ:

E. నూతన పురుషుడు మన ఆత్మలో ఉన్నాడు; నూతన పురుషుని ధరించుకొనే మార్గం అనునది దేవుడు, దేవుని నివాస స్థలము మరియు నూతన పురుషుడు కనుగొనబడు మన ఆత్మ (ఇది **ఆత్మ**తో మిళితమాయెను), మన మనస్సుయొక్క ఆత్మగా అగుటై యున్నది – 2: 22; 4:23:

1. ఆత్మ మన మనస్సు యొక్క ఆత్మగా అగుట అనగా, ఆత్మ మన మనస్సును నిర్దేశించునని, నియంత్రించునని, శాసించునని, అధిగమించునని మరియు స్వాధీనము చేసుకొనునని అర్థం (1 కొరి.2:15–16; 2 కొరి.2:13; 10:4–5); ఆత్మ మన మనస్సును నిర్దేశించినప్పుడు, మన వ్యక్తిత్వమంతయు మన ఆత్మ యొక్క నియంత్రణ క్రింద ఉంటుంది.
2. నూతన పురుషుని మనం ఎంతెక్కువగా ధరించుకొనెదమో అన్నది మన ఆత్మ మన వ్యక్తిత్వాన్ని ఎంతెక్కువగా నిర్దేశిస్తుంది అనే దానిపై ఆధారపడి ఉంటుంది (1 కొరి .2:15); మన ఆత్మ మనలను శాసించునప్పుడు మరియు నిర్దేశించినప్పుడు, సంస్కృతికి, అభిప్రాయాలకు లేదా శాసనాలకు ఎటువంటి ఆధారము ఉండదు; మన విధానమునకు ఆవకాశము ఉండదు ఎందుకంటే మన వ్యక్తిత్వమంతయు మన ఆత్మచేత శాసించబడును, నియంత్రించబడును, పాలించబడును మరియు నిర్దేశించబడును.
3. మిళితాత్మ మన మనస్సులోనికి ఎంతగా చొచ్చుకుపోతుందో, పూర్ణముగా నింపుతుందో మరియు స్వాధీనము చేసుకొంటుందో, అంతెక్కువగా క్రీస్తు మనస్సు మన మనస్సుగా అగును – ఫిలి. 2:5; 1 కొరి.2:16; రోమా. 12:2.

F. మనము ప్రభువైన యేసునందు విశ్వసించినప్పుడు, జీవమిచ్చు–ఆత్మ మన ఆత్మలోనికి వచ్చెను, పూర్తి చేయబడిన ఉత్పత్తిగా నూతన పురుషుని ఆత్మ తనతోపాటు తీసుకువచ్చును; ఇప్పుడు నూతన పురుషుడు మన వ్యక్తిత్వము యొక్క ప్రతి భాగములోనికి పూర్ణముగా నింపాలి మరియు  వ్యాపించాలి; ఈ వ్యాప్తియే నూతన పురుషుని ధరించుకొనుట మరియు నూతనపరచబడుట.

G. మనం మనస్సు యొక్క వ్యర్థత ప్రకారం జీవించకూడదు గాని మనస్సు యొక్క ఆత్మ ప్రకారం జీవించాలి; ఇదియే సమిష్టి ఒక్క నూతన పురుషుని యొక్క అనుదిన జీవనానికి తాళపుచెవి, అనగా దేవుని గుణలక్షణముతో, క్రీస్తు సువాసనతో మరియు ఆత్మ యొక్క ఏకత్వముతో నింపబడిన సంఘ జీవనమును కలిగియుండుటకుగల రహస్యమైయున్నది–ఎఫె.4:3–4, 17–18, 23–24.

H. ప్రభువును మనము ప్రేమించుట ద్వారా మరియు అనుదినము ప్రార్థనలోను, వాక్యాన్ని చదువుటలోను మన ఆత్మను సాధకము చేయుట ద్వారా , మన మనస్సు మిళితాత్మతో నిండి ఉండును; ఇది మన మనస్సును మార్చును మరియు నూతనపరచును; మన మనస్సులో నూతనపరచబడుట అనగా మానవ జీవితము యొక్క విషయాలకు చెందిన పాత భావనలన్నింటి నుండి తొలగించ బడుట మరియు పరిశుద్ధ లేఖనాల యొక్క బోధ చేత, పరిశుద్ధాత్మ యొక్క వెలిగింపు చేత మరలా నూతనముగా చేయబడుట – కీర్త.. 119:105,130; 2 తిమో. 3:15–17; ద్వితీ. 17:18–20.

I. ఈ యుగమునందు దేవుని ఉద్దేశము నెరవేరే ఏకైక సాధ్యత ఏమనగా, వాస్తవికతయందు ఒక్క నూతన పురుషుని కలిగి ఉండుటయే, అనగా మన మనస్సు యొక్క ఆత్మయందు నూతనపరచబడడానికి మనమందరం సమ్మతించుటయే.

**III. కొలొస్సయులకు పౌలు చెప్పిన మాట యొక్క కీలకమైన విషయం ఏమిటంటే, దేవుని స్వరూపమైన క్రీస్తును గూర్చిన సంపూర్ణ జ్ఞానముగల వారమగుటకై మనస్సును నూతనపరచబడుటను గూర్చినది; నూతన పురుషుడు మన ఆత్మలో సృష్టించబడ్డాడు మరియు క్రీస్తు స్వరూపము ప్రకారం సంపూర్ణ జ్ఞానముగలవారమగుటకై మన మనస్సులో నూతనపరచబడుచున్నాము – ఎఫె. 2:15; కొలొ. 3:10–11:**

A. పాత సృష్టికి చెందిన మనతోనే నూతన పురుషుడు సృష్టించబడినందున, అతడు తప్పక నూతనపరచబడాలి; ఈ విధంగా నూతన పరచబడుట అన్నది ప్రధానంగా మన మనస్సులో జరుగుతుంది, ఇది *సంపూర్ణ జ్ఞానముగలవారమగుటకై* అను ఈ పదబంధము చేత సూచించబడుచున్నది-10.వ

B. దేవుని ప్రకారం నూతన పురుషుడు యొక్క సృష్టి ఇప్పటికే పూర్తయింది, కాని మన అనుభవంలో నూతన పురుషుడు సంపూర్ణ జ్ఞానముగలవారమగుటకై కొద్దిగా కొద్దిగా నూతనపరచబడుచున్నాము; మనము ఎంతెక్కువగా నూతన పురుషున్ని ధరించు కొందుమో, దేవుని ఏమైయున్నాడో దాని ప్రకారము అంతెక్కువగా మనము నూతనపరచబడుదుము, మరియు అంతెక్కువగా మనము ఆయన రూపమును, ఆయన ఏమైయున్నాడో ఆ వ్యక్తతను కలిగియుంటాము—10.వ.

C. నూతనపరచబడుట అనగా, మన పాత మూలకాన్ని భర్తీ చేయడానికి, తొలగించడానికి దేవుని మూలకము మన వ్యక్తిత్వములోనికి చేర్చబడుటను కలిగియుండడమే – ప్రక. 21:5; 2 కొరి. 5:17; రోమా. 12:2; 2 కొరి. 4:16:- హెబ్రీ. 11:6:

1. మన స్వాభావికమైన మరియు జాతీయతగల మనస్తత్వం మన జాతియత, సాంస్కృతిక నేపథ్యం ప్రకారం విద్యాభ్యాసము పొందెను మరియు నిర్మించబడెను; నూతన పురుషుని యొక్క ఆచరణాత్మకమైన ఉనికికి ఇది గొప్ప అవరోధముగా నున్నది.
2. ఒక్క నూతన పురుషుడు సంపూర్ణమైన ఉనికిలోనికి రావాలంటే, మన జాతీయత, సంస్కృతికి అనుగుణంగా నిర్మించబడిన మన మనస్సు సమగ్రముగా నూతనపరచబడుటను మనం తప్పక అనుభవించాలి.

D. నూతనత్వము దేవుడే; కాబట్టి, నూతనముగా అగుట అనగా జీవములోను, స్వభావములోను దేవునిగా అగుట కానీ దేవశిరస్సత్వ మందు కాదు:

1. దేవుడు నిత్యము నూతనమే, మరియు మన వ్యక్తిత్వమంతటినీ నూతనపరచుటకు మన వ్యక్తిత్వములోనికి ఆయనయొక్క నిత్యనూతనమైన సారమును చొప్పించుచున్నాడు – రోమా. 12: 2; కొలొ. 3:10.
2. దేవుని ఆత్మ దేవుని లక్షణాలతో మన అంతరిక భాగాలను నింపడం ద్వారా నూతనపరచుచున్నాడు, ఆయన లక్షణాలు ఎప్పటికీ నూతనమైనవి, ఎప్పటికీ పాతవిగా కావు మరియు శాశ్వతమైనవి, మార్పుచెందజాలనవి – ప్రక. 21:5.

3. నూతనపరచు ఆత్మ మనలను నూతన సృష్టిగా, నూతన పురుషునిగా చేయునట్లు మన వ్యక్తిత్వములోనికి నూతన పురుషుని యొక్క దైవిక సారాన్ని చొప్పించును – తీతు 3:5; 2 కొరి. 5:17; గల. 6:15.

**IV. నూతన యెరూషలేము వలె నూతనముగా అగుట ద్వారా మన సంస్కృతిని భర్తీ చేయడానికి మరియు వాస్తవికతయందు ఒక్క నూతన పురుషునిగా అవ్వడానికి పునరుత్థాన జీవము యొక్క తాజా సరఫరాతో దినదినము నూతనపరచబడు వారముగా మనము ఉండాలి–2 కొరి.4:16:**

A. నూతన పురుషున్ని ధరించుకొనుట అన్నది ఒకసారి మట్టుకే జరిగిపోయేది కాదు; దీనికి విరుద్ధంగా, ఇది జీవితకాల విషయం, క్రమముగా మన క్రైస్తవ జీవితమంతా కొనసాగుతుంది.

B. నూతన పురుషుని యొక్క భాగాలుగా, పునర్నిర్మింపబడిన విశ్వాసులముగా, మనము పునరుత్థానమందు దైవిక జీవము యొక్క నూతనత్వమునందు నడుచుకోవాలి మరియు ఆత్మ యొక్క నూతనత్వమునందు సేవ చేయువారమైయుండాలి – రోమా 6:4; 7:6.

C. జీవముయొక్క నూతనత్వమునందు నడుచుకొనుట ద్వారాను (6:4) విశ్వాసులు నూతన యెరూషలేముగా అవుతున్నారు మరియు ఆత్మయొక్క నూతనత్వమునందు సేవచేయుట ద్వారా నూతన యెరూషలేముగా నిర్మింపబడుచున్నారు గనుక, విశ్వాసులు నూతన యెరూషలేము వలె నూతనముగా ఉండటానికి నూతనపరచబడాలి, (7:6) .

D. మన మనస్సు యొక్క ఆత్మయందు మనం నూతనపరచబడుట అన్నది మన అంతరంగ పురుషుడు నూతనపరచబడుట కొరకు మన వాతావరణములో శ్రమలద్వారా మన బాహ్య పురుషుడు కృశించుపోవుట ద్వారా క్రీస్తు స్వరూపములోనికి మన అనుదిన రూపాంతరము కొరకైయున్నది – 2 కొరి. 4:16:

1. మనము శ్రమల మధ్యలో ఉన్నప్పుడు, మనము నూతనపరచబడుటను పొందుకొవాలి; లేకపోతే, మనం అనుభవించే శ్రమలు మనకు వట్టివిగా ఉండును/మనము ఏమి ప్రయోజనము పొందుకొము; మనలో ఒక ఆశ్రయం ఉంది–అది మన ఆత్మయే – కీర్త. 91:1; 27:5; 31:20; యెష. 32: 2; 2 తిమో. 4:22; గల. 6: 17–18.

2. దేవుడు వాతావరణాన్ని మనకు ఏర్పరచును, తద్వారా కొద్ది కొద్దిగా మరియు దినము వెంబడి దినము మన బాహ్య పురుషుడు కృశించిపోవును మరియు మన అంతరంగ పురుషుడు పునరుత్థానపు జీవముగానున్న వాయుకృతుడైన క్రీస్తుయొక్క తాజా సరఫరా చేత నూతనపరచబడును – 2 కొరి. 4:16.

E. అనుదినము నూతనపరచబడుటకుగాను, మనం ప్రతి ఉదయమున ఉజ్జీవపరచబడాలి – మత్తయి. 13:43; లూకా 1:78–79; సామె. 4:18; న్యాయ. 5:31; 2 కొరి. 4:16.

F. మనము నాలుగు అంశాల ద్వారా అనుదినము నూతనపరచబడుచున్నాము: సిలువ (10–12, 16–18.వ); మనము పరిశుద్ధాత్మ ద్వారా దైవిక జీవముతో క్రొత్తగా చేయబడుచున్నాము, తిరిగి తయారుచేయబడుచున్నాము, పునర్నిర్మింపబడుచున్నాము (తీతు 3:5); మన మిళితాత్మ (ఎఫె.4:23); మరియు దేవుని పరిశుద్ధ వాక్యము (5:26).

G. మనము నూతనత్వమునందు ప్రభువు బల్లయొద్దకు రావాలి (మత్తయి. 26:29); ప్రభువు ఎప్పుడూ పాత బల్లను ఇష్టపడడు; "నన్ను క్షమించండి/సారీ; నన్ను క్షమించుము." అని చెప్పుచుటకు నేర్చుకొనుట ద్వారా మనము నూతనపరచబడాలి.

**V. నూతన పురుషుడు నూతనపరచబడుట అన్నది పైనున్న విషయాలను వెతకడం మీద ఆధారపడి ఉంటుంది – కొలొ. 3:1–2; ఎఫె. 2: 5–6:**

A. పైనున్న విషయాలను వెతకడం అంటే తన పరలోక పరిచర్యలోనున్న క్రీస్తు యొక్క చర్యలకు ప్రతిస్పందించడం మరియు ప్రతిబింబించడం – హెబ్రీ. 2:17; 4:14; 7:26; 8:1–2; ప్రక. 5: 6; కొలొ.3: 1–2:

1. మన ఆత్మయందున్న సర్వము–ఇమిడియున్న ఆత్మ ద్వారా భూమిమీద ఉన్న మనకు పరమందున్న క్రీస్తు నుండి ప్రసారం జరుగుతోంది – ఎఫె. 1:19, 22–23; 2:22:

a. మన ఆత్మ దైవిక ప్రసారం యొక్క పొందుకొనే కొన, అయితే పరమందున్న దేవుని సింహాసనము ప్రసారము చేయు కొనయైయున్నది – ప్రక. 5:6.

b. మన ఆత్మ వైపు తిరగడం ద్వారా, మనం పరలోకమునకు ఎత్తబడతాము; పరమందున్న దేవుని సింహాసనము నుండి మన ఆత్మలోనికి ప్రసారం కారణముగా, మనము భూమిమీద ఇక్కడ క్రీస్తును అనుభవించి, ఆస్వాదించినప్పుడు, మనం అదే సమయములో పరలోకములో ఉంటాము – 4:1–2.

2. తన పరలోక పరిచర్యలో క్రీస్తు ప్రజలను కాపరత్వము చేయుచున్నాడు, మనము ప్రజలను కాపరత్వము చేయడం ద్వారా మనం ఆయనతో సహకరించాలి. ఈ సహవాసము మనచే స్వీకరింపబడినచో, ప్రభువును తిరిగి తీసుకొని వచ్చుటకు భూమిమీద పెద్ద ఉజ్జీవము ఉంటుంది–1 పేరు.5:1–4; cf. మత్తయి.9:36; 10:1–6; యోహాను 21:15–17; 1 పేతు..2:25; హెబ్రీ. 13:20.

B. మనం ఆయనయొక్క సమస్త కార్యకలాపాలతోనున్న పరసంబంధమైన క్రీస్తు వైపు తిరిగి, ఈ విషయాలపైన మన మనస్సును నిలిపితే, నూతన పురుషుడు నూతనపరచబడుట అప్రయత్నముగానే చోటుచేసుకొనును – 8: 1–2; 12: 2; కొలొ. 3:2.

C. ఇది నూతన యెరూషలేములో పరిణతి చెందు నూతన సృష్టిగానున్న విశ్వాసులను నూతన పురుషునిగా చేయుటలో దేవుని ఉద్దేశమును పరిణతి చెందించును; దేవుని పని యొక్క కళాకండముగానున్న నూతన పురుషుడు సంపూర్ణముగా విశ్వములో నూతన అంశముగా, దేవుని క్రొత్త ఆవిష్కరణగా ఉండును––10–11.వ; 2 కొరి. 5:17; గల. 6: 15–17; ఎఫె. 2:10,15.

D. నూతన యెరూషలేమునందు అంతిమముగా పరిణతి చెందు ఒక్క నూతన పురుషున్ని కలిగియుండుటయే దేవుని గురియైయున్నది, ఇది ఒక్క నూతన పురుషుని యొక్క అంతిమ పరిణతియై యుండును.

© 2020 Living Stream Ministry